జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H NL. 16
సంపుటి: 60 సంచిక: 9
4-3-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకుడు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

జనార్ధనరెడ్డి జాతకం మారుతుందా?

“జనార్ధనరెడ్డి జాతకం మారుతుందా? ఐదేళ్ళ రాజకీయ గ్రహణం విడిచిపోయే సమయం సమీపించిందా?” హైదరాబాదు రాజకీయ వర్గాలలో సందడి, సంచలనం కల్గిస్తున్న ప్రశ్నలివి.



1983 తర్వాత నేదురుమల్లి జనార్దన రెడ్డి రాజకీయ ప్రాభవం క్షీణదశకు వచ్చిన సంగతి అందరికీ తెలుసు. 1978-83 సంవత్సరాల మధ్యకాలంలో రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా, డి ఫ్యాక్టో ముఖ్యమంత్రిగా వెలిగినవాడు జనార్ధనరెడ్డి.

1983 ఓటమి, ఇందిరాగాంధీ మరణం, రాజకీయాలలో రాజీవ్‌గాంధీ చేసిన ప్రయోగాలు... జనార్ధనరెడ్డిని రాజకీయంగా తెరమరుగు చేశాయి. మళ్ళీ ఇన్నాళ్ళకు ఇన్నేళ్ళకు ఆయన రాజకీయ వృక్షం చిగుర్లెత్తుతున్నట్లు కనిపిస్తోంది.

ఈ ప్రస్తావనకు కారణం. కొత్త పిసిసి అధ్యక్షుడుగా ఆయన నియమింపబడవచ్చునని ఊహాగానం ఢిల్లీనుంచి వెలువడడమే.

ప్రదేశ్ కాంగ్రెస్ నేతృత్వావకాశం?

జనార్ధనరెడ్డికి బద్ధ వ్యతిరేకులైన వారికే మొదట ఈ సమాచారం అందింది. వారు దీన్ని నమ్మలేరు; నమ్మకుండానూ వుండలేరు. ఈలోగా 3 తేది రాత్రి 10 గంటల సమయంలో ఢిల్లీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేఖరినుండి హైదరాబాదు కార్యాలయానికి టెలెక్స్ మెసేజ్ వచ్చిందట. అది క్షణాల్లో రాజధానిలోని కాంగ్రెస్‌వాదులందరికీ తెలిసిపోయింది. పత్రికా కార్యాలయాల ఫోన్లు మార్మోగిపోయాయి.

కానీ జనార్ధనరెడ్డిమాత్రం ఈ వదంతులను, లేదా వార్తలను ఖండించారు. ఈ విలేఖరి ఆయనతో ప్రస్తావిస్తే. తనకేమీ తెలియదని, అటువంటి ప్రయత్నమూ, అవకాశమూ లేవని అన్నారు. అయితే ఆయన ఇల్లుమాత్రం కాంగ్రెస్‌వాదులతో కిటకిటలాడిపోతోంది, కళకళలాడుతోంది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులను వెంగళరావునుండి తొలగిస్తారనే వదంతులు రెండుమూడు వారాలనుండి బలంగానే విన్పడుతుండినాయి. వెంగళరావుకు పరిశ్రమలశాఖ పనిభారంతోనే క్షణం తీరికలేక పోవడం; ఆయన్ను 'శనాదివారాల అధ్యక్షుడు'గా రాష్ట్ర కాంగ్రెస్ వాదులు హేళన చేయడం; ఆయన్ను మార్చాలని ఢిల్లీపై ఒత్తిడి తేవడం జరుగుతుండినాయి. వెంగళరావుతర్వాత ఎవరుఅనే ప్రశ్నకు విజయభాస్కరరెడ్డి పేరు ప్రముఖంగా విన్పిస్తుండిందికూడా; పి సి సి లోని రాజశేఖరరెడ్డి గోవర్ధనరెడ్డి ఇత్యాదులు వెంగళరావు మార్పును ఎంత గట్టిగా కోరుతుండినారో, కొత్త అధ్యక్షుడు తమవాడే అయివుండాలనికూడాఅంతేగట్టిగాపట్టుబడుతుండినారు.



ఈ ప్రయత్నాలు, ఢిల్లీ పర్యటనంలో జనార్ధనరెడ్డి పేరు ఎప్పుడూ విన్పడలేదు. హఠాత్తుగా వచ్చింది ఆయన ప్రస్తావన. సాధారణంగా పి సి సి అధ్యక్షుడు ఇవ్వజూపే పక్షంలో రాజ్యసభ అభ్యర్థిత్వం

—తరువాత 7 వ పేజీలో

అద్భుతమైన రూపకం-అధ్వాన్నంగావున్న ప్రదర్శన!

భారతరత్న ఇందిరమ్మ-
ప్రచారంలేదు
వసతులులేవు
కళాకారులకు
తిండితిప్పలూలేవు!

—కొరవ 10 వ పేజీలో

పినాకిని తీరం

ప్రజా గవర్నరు

—కొరవ 10 వ పేజీలో

జమీన్‌రైతు

మార్గదర్శి మోహన్

తిరుపతి రిజర్వుడు నియోజకవర్గం నుండి పార్లమెంటుకు ఎన్నికైన డాక్టర్ చింతా మోహన్ కుడిచేతితో వ్రాసింది ఎడమచేతికి తెలియకుండా, రెండవ మనిషికి అంతుపట్టకుండా, ఎటువంటి అలికిడి లేకుండా నిశ్శబ్దంగా పార్లమెంటు సభ్యత్వానికి, పార్టీ సభ్యత్వానికి ఏక కాలంలో రాజీనామాయిస్తూ తయారుచేసిన లేఖను గురువారం (మార్చి 3 తేది) సభలోనే నేరుగాపోయి స్పీకర్ చేతిలోపెట్టి అందరినీ సంభ్రమాశ్చర్యాంలో ముంచారు. స్పీకరు వద్దనుండి తిరిగొస్తూ రాజీనామాలేఖ నకలును లోక్‌సభలో తమపార్టీ నాయకుడైన శ్రీ మాధవ రెడ్డికి అందజేసి, సభనుండి నిష్క్రమించారు.

సభ వెలుపల పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ మోహన్ తాను పార్టీని త్యజించడానికి కారణం ఒక్కమాటలో చెప్పారు; రాజకీయాలలో నైతికవిలువలను, నిజాయితీని కాపాడగలనని మా నాయకుడు ఎన్. టి. రామారావు ముందు ప్రమాణం చేశాను. కోర్టులో ఆ నాయకుని నిజాయితీయే ప్రశ్నార్థకంగా పరిణమించినప్పుడు ఆ పార్టీలో కొనసాగడం నైతికమైన నేరంగా భావిస్తున్నాను అనే అర్థంలో చెంప దెబ్బ కొట్టినట్లుగా చెప్పారు డాక్టర్ మోహన్. తెలుగు దేశం ఒకవ్యక్తి గుత్తసొత్తయిపోయింది; ప్రజాస్వామ్యం మృగ్యమైంది. రాష్ట్ర ఆర్థికపరిస్థితి అస్తవ్యస్తమైంది. పోలీస్ అధికారంలో వున్నవారి ఆయుధమైపోయింది. ఆత్మగౌరవం అసలేలేదు; నోరు మెదపాలంటే మంత్రులకుకూడాభయం. అధికారం రామారావు, ఆయన సన్నిహిత బంధువులచేతిలో కేంద్రీకృతమైపోయింది. నిరంకుశత్వం రాజ్యంచేస్తున్నది... ఈ అభిప్రాయాలుకూడా డాక్టర్ మోహన్‌వే.

మాజీ రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చెప్పింది, చెప్తున్నదికూడా ఈ మాటలే. కాని రామారావును ఇంద్రుడు చంద్రుడు అని పొగిడి, బాబునుగాని, బాలయ్యనుగాని నాయకుడుగా ఎన్నిక బలపరచమంటే వారిని బలపరుస్తానని విధేయతను ప్రకటించి, పడకగదిలోకూడా అన్న పటంపెట్టి పూజించుకుంటున్నామని తన భక్తిని చాటుకొని, సతీసమేతంగాపోయి అన్నకు సుప్రభాతంపాడి, పాతాళానికి దిగజారి, పదవిపోకుండా పార్టీనుండి మెడబెట్టి గెంటించుకొని అవినీతి- కుటుంబ పెత్తనానికి వ్యతిరేకంగా తాను ధర్మయుద్ధం సాగిస్తున్నానని శ్రీనివాసులురెడ్డి బజారుకెక్కినట్లు చింతా మోహన్ తన నిష్క్రమణకు ముందుగాని వెనుకగాని అంత నాటకం ఆడలేదు; తనకు తనవర్గానికి అంత గొప్పను ఆపాదించుకోలేదు; అవకాశవాద పోకడ కనపడదు. త్వరలో మళ్ళీ ఎన్నికలు వస్తాయని అనుకుంటే అనుకొని వుండవచ్చునేమోకాని; గుట్టుగా బెట్టుగా పార్టీ సభ్యత్వంతో బాటు పార్లమెంటు పదవినికూడా త్యాగంచేసి తన చిత్తశుద్ధిని, నిజాయితీని, నిస్వార్థతను చాటుకున్నాడు డాక్టర్ మోహన్.

డాక్టర్ చింతా మోహన్ చర్య తెలుగుదేశంలో రామారావు బానిసత్వంలోవున్న ఇతరులకు కనువిప్పుకావాలి. యువకుడైనా మోహన్ చూపిన మార్గం ఆ పార్టీలోని పెద్దలకు అనుసరణీయం కావాలి. తాము పార్టీలోగాని ప్రభుత్వంలోగాని ఇక క్షణమైనా కొనసాగడం ఎంతవరకు ప్రతిష్ఠాకరమో, వ్యక్తిత్వము ఆత్మాభిమానము గల ప్రతిఒక్కరిని డాక్టర్ మోహన్ రాజీనామా ఆలోచనలో పెట్టాలి!

జమీన్ రైతు

4-3-1938

మద్రాసు ప్రభుత్వ బడ్జటు

1938-39 సంవత్సరమునకు మొత్తం ఆదాయం 16 కోట్ల 8 లక్షల 9 వేలు, మొత్తం వ్యయము 16 కోట్ల 80 లక్షల 51 వేలు. క్రొత్తపన్నులు లేవు; భూమిశిస్తు ముఖరాలు 75 లక్షల 15 వేలు; అభివృద్ధి కార్యాలకు, ఋణము తీర్చుటకు 1 3/4 కోట్లు అప్పు చేయబడును;

బాట్లీవాలా కేసు

మద్రాసు హైకోర్టులో 2 తేది విచారణకు వచ్చి, 2, 3 తేదుల విచారణ జరిగెను. ముద్దాయి తరపున వి. జగన్నాథదాసుగారు వాదించుచు స్థానిక ప్రభుత్వమువారు యిచ్చిన శాంక్షన్ చట్టసమ్మతము కాదనియు, పోలీసు ఇన్‌స్పెక్టరుగారిచేత ఫిర్యాదు దాఖలు చేయించుటకు యిచ్చిన వుత్తర్వు క్రమమైనది కాదనియు తన వాదన ముందు తెలిపిరి. నిర్ణయమునకు వాదన పూర్తి కాలేదు.

టాకీ విమర్శలు

(చిత్రగుప్తుడు)

విశాఖపట్నం ఆంధ్ర సినీటోను వార్ల సాంఘిక నాటకం హిందీలోను, తెలుగులోను తయారు చేస్తారట. హిందీ ఫిలిముకు హిరణ్ బోసుగారు డైరెక్టరని, తెలుగు ఫిలిముకు కవికోకిల రామిరెడ్డి గార్ని పిలుస్తున్నారని వినవచ్చింది. ఇది

50 ఏళ్ల క్రితం ఈ వారం

నిజమైతే ఆంధ్ర యూనివర్సిటీకి అంధ్రత్వం రాకపోయినా, ఆంధ్ర సినీటోనుకైనా ఆంధ్రత్వం వస్తుందని నా మిత్రుని సంతోషం. నా కొచ్చే ఏమిటంటే -మనవాడు గబ్బుబట్టకుండా ఇంతపేరు పెక్కుమలు సంపాయించి డైటకొస్తే రెండు ఆనంద బాష్పాలు వదల్దామనేదే.

చిత్రనటీయం

ఇంతకాలంనుంచీ యెదురుచూస్తూ వుండిన ఒక్ర వకీయం నెల్లూరికి వచ్చింది. దీనిని తయారు చేయుటకు మూడు ప్రొవిన్సీలు తిరగవలసి వచ్చినప్పటికిన్నీ, యెన్నోవికారాలు, ధనం వ్యయమయినప్పటికిన్నీ శ్రీ రామా పిక్చర్సువారు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కాకుండా ఒక కల్యాణి నిజయటికి తీసి అందరి ప్రశంసలకు పాత్రులయినారు.

—సినీక్రిటిక్

రైతులపై చీమలపాడులో 144 వ సెక్షను

ఎన్నికలలో కాంగ్రెసుకు ఓటిచ్చినారనియు, జమీందారీ విచారణ సంఘం ముందు సాక్ష్యమిచ్చినారనియు కార్పణ్యం వహించి చీమలపాడి జమీందారీ రైతులను అడవులలోనికి రానీయవలదని పిటీషను పెట్టుకొన్నందున బెజవాడ సబ్ మేజిస్ట్రేటుగారు 8 గురు రైతులపై అడవులలోనికి ప్రవేశించరాదని 144 వ సెక్షను క్రింద నిషేధపుటాజ్ఞను ప్రయోగించారు.

బెజవాడ 2-3-38 -నందూరి ప్రసాదరావు, మేనేజరు, అంధ్రరాష్ట్ర రైతుసంఘం

ఒక్కొక్క అధికారి ఏడాది ఆదాయం పదిలక్షలు!

ప్రభుత్వశాఖల పనితీరు గురించి ప్రతిస్పందనలు ఆహ్వానించారు కదా! వాణిజ్య పన్నుల శాఖగురించి నాకు తెలిసిన ఇంకొన్ని సంగతులు చెపుతాను. ఒక్కొక్క సి. టి. వో ఏడాదికి 500 అసెస్మెంటు ఫైళ్ళకు తక్కువ కాకుండ తనిఖీచెయ్యాలి. అంటే సంవత్సరానికి ఒకసారి లెక్కలు చూచి, టాక్సు నిర్ణయించి, ఫైలు పూర్తి చేస్తారు. దానికిగా ఒక్కొక్క వ్యాపారస్తుడు 500 ఇచ్చుకోవాలి. అది ముట్టజెపితే కళ్లుమూసుకుని సంతకాలు పెడ్తారు. ఇదిగాక ఇన్‌స్పెక్షను మామూలు వెయ్యిరూపాయలు. ఈలెక్కన ఒక్కొక్క సి. టి. వో. కు సంవత్సరానికి పదిలక్షలు ముడుతుంది. ఇవిగాక ధాన్యంమిల్లులు, ఆయిల్ మిల్లులు ఇంకొంత; వ్యాపారస్తులు కుత్రంత్రాగడంలో, వారినిపీక్కుతినడంలో వాణిజ్యపన్ను అధికార్లు జలగేలు, తిమింగలాలను మించిపోయి, పులులు, సింహాలు అయినారు.

నెల్లూరు -ఒక పాఠకుడు

జనవాణి

పోలీసోళ్ళు కుంభకర్ణులా?

మనరాష్ట్రంలో పోలీసువారు కుంభకర్ణుని తలపింప చేస్తున్నారు. అమర్థ్య తీర్థంపాడులో బందిపోట్లు సాగించిన పైశాచిక దోరకాండ నుండి ప్రజలు తేరుకోకముందే పల్లిపాడులో మరొక దోపిడీ వార్త చదివి దొంగల గురించికాక ప్రభుత్వాన్ని గూర్చి, పోలీసుల గూర్చి విసుగుపోవల్సి వస్తూంది. బందిపోట్లు తమపని తమ్ముకుపెట్టుకుంటుంటే పోలీసోళ్ళు ఏమిచేస్తున్నట్లు నిద్రమత్తు వదలడంలేదా? దొంగలుసొమ్ము దోచుకొంటున్నా, మనుషులను పొట్టనపెట్టుకుంటున్నా పోలీసులు పట్టించుకోరా? వీరి అసమర్థత, చేతకాని తనం చూచుకునే దొంగలు పెట్రేగి పోతున్నారు. ప్రభుత్వానికి ఎంతసిగ్గుచేటు?

నెల్లూరు -ఎ. విష్ణురేఖ

అధ్వాన్నపు ఆర్టీసి

ఆర్టీసి అధ్వాన్న పరిస్థితి, అసౌంకర్యాల గురించి ఎన్నిసార్లు చెప్పుకున్నా కంఠశోషతప్ప ప్రయోజనం లేకుంది. ఆత్మకూరు బస్టాండులో పరిస్థితి చెప్పలేనిది. బస్టాండులో బోర్డులకు, బస్సులు తిరిగే వేళలకు సంబంధం వుండదు; అడిగినా చెప్పేనాథుడుండడు. కావలి, నెల్లూరు సర్వీసులు కరెక్టుగా రావడంలేదు. ఆత్మకూరు బస్టాండులో డ్రైవర్లు, కండక్టర్లు కొందరు ప్రైవేటు వ్యక్తులతో కలిసి బస్సుమీద లగేజి వేసేవారిదగ్గర కమీషను గుంజుతూ పీడిపిస్తున్నారు. ఈ అన్యాయాలను, అక్రమాలను అరికట్టలేరా?

నెల్లూరు -ములుమూడి ప్రభాకరరావు

మోటారు షెడ్లు

నెల్లూరుపట్టణంలో రాలాచోట్ల మోటారు షెడ్లు గడబిడ జాస్తి అయిపోయింది. ఎక్కడబడితే అక్కడ షెడ్లు తయారై ట్రాఫిక్కును అడ్డుకుంటున్నాయి, పైగా వేగాపోకుండా దిక్కుదిక్కు శబ్దాలు. కళ్ళకూ, చెవులకూ ఇబ్బందిగా వుంది. మున్సిపాలిటీవారు పరిష్కరిస్తారా?

నెల్లూరు -కె. సుబ్బయ్య

రైతులపై రాయితీల జడివాన

రైతువరకు వచ్చేటప్పటికి ఎన్ని రాయితీలు మిగుల్తాయోకాని, ఆర్థిక మంత్రి తివారిమాత్రం తనబడ్జెట్ ద్వారా రైతు బాంధవుడనిపించుకున్నాడు. 78560 కోట్ల బడ్జెట్‌లో 28,716 కోట్లు ప్రణాళికాభివృద్ధి పథకాలకు కేటాయిస్తే, అందులో 40 శాతం వ్యవసాయ, నీటిపారుదల రంగాలకు ఖర్చుపెడతారు. పంటరుణాలక్రిందే 3 వేల కోట్లిస్తారట. ఎరువులు, తెగుళ్ళమందులు ఎలక్ట్రిక్ మోటార్లు వంటి వ్యవసాయోపకరణాలపై పన్నులు తగ్గించారు. పంటరుణాల పరిమితి పెంచారు. ఆడవాళ్ళకోసం కాటుక, స్టీలుగిన్నెలవంటివాటిరేట్లుతగ్గించారు. పారిశ్రామికులకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించారు. పిల్లల ఆట వస్తువులకు పన్ను మినహాయింపు యిచ్చారు. మందులు, ఎక్స్‌రే ఫిల్ములరేట్లు తగ్గించారు. రైతులకు బావులు, ఇళ్ళలో దీపాలవంటివాటి సంగతి సరేసరి.

ఇన్నిచేసినా ప్రత్యక్షపన్నులేవి పెంచలేదు. కానీ లోటుమాత్రం 7484 కోట్లకు పెరిగింది. ఈరాయితీల జడివానచూసి పత్రికవాలు మధ్యంతర ఎన్నికలు ముంచుకొస్తున్నాయని కలవరపడడంలో వింతేముంది?

ఈ పురుగులకు మందులేదు!

సత్యవేటి శ్రీకాంత్

[illegible]

ఇదికథ కాదు!

[illegible]

— కొరవ 11 వ పేజీలో

మంజీరగాథ మలి ఆవిష్కరణ

[illegible]

పోతన జయంతి

[illegible]

నెల్లూరు సంగతులు

[illegible]

— కొరవ 8 వ పేజీలో

జన్నవాడ కామాక్షమ్మ చరిత్ర

[illegible] 1969 లో [illegible]

గ్రంథసమీక్ష

[illegible]

— కొరవ 11 వ పేజీలో

సున్నితమైన మీ రూపంలో ఎన్నో లోపాలు!
ఆ లోపాలన్నీ పోగొట్టి అందంగా అలంకరించియుగా తీర్చిదిద్దే

ప్రకటన : [illegible]

సబ్సిడీలిచ్చి సంతృప్తిపడ్డే చాలదు- వడ్డీమాఫీ చేస్తేనే రైతుకు మేలు!

[illegible] 1982 లో [illegible] 1966 లోనే [illegible]

టి. వెంకటకృష్ణారెడ్డి

[illegible]



[illegible] రూ. 12,000 [illegible]

డాక్టర్ సిద్దారెడ్డి రణస్వరెడ్డి

[illegible]

— కొరవ 8 వ పేజీలో

[illegible]

అల్లూరు, కావలి కాలేజిలకు అమెరికా ఆంధ్రుల సాయం?

ఈడు మూరసుబ్బారెడ్డి అభిమానాలు [illegible]. విదేశాలలోవుంటే వారి విషయంలో ఇదివరికి వార్తనం. పుట్టినవూరును, దేశాన్ని వదలి ఎక్కడెక్కడో ఎన్నెన్నో సంవత్సరాలలో గడిపినా, ఎంతటి ఆధునాతన శిక్షణా స్వదేశం పైన, జన్మనిచ్చిన గ్రామం పైన, చదువునేర్పిన స్కూలు, కాలేజిలపైన అభిమానం, ఆత్మీయత పెరుగుతాయే తప్ప తరగవు. చిత్తశుద్ధితో, నిజాయితీగా కృషి చేసి ఏదైనా ఒక ఉత్తమ కార్యాన్ని చేయదలిస్తే ఈ విదేశాలలోని స్వదేశీ సంపన్నులు తమ వంతులో కొంతభాగాన్ని ఉదారంగా విరాళమివ్వడానికి వెనుకాడరు. స్థానికులైన శ్రీమంతుల కంటే, మనవసుకు దేయాలనివ్వడంలో వీరే ఎప్పుడూ ముందుగ్గావుంటారు.

ఈ కిటుకను కావలి, అల్లూరియులు బాగా పసిగట్టినట్లున్నారు. విదేశీ భారతీయులను మంచిచేసుకుని రెండు డిగ్రీ కాలేజీలు స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారు. కావలికి చెందిన ఉంగుటూరి కుటుంబీకులు కావలిలో మహిళా కళాశాల స్థాపిస్తే పది లక్షల విరాళమిస్తామని మాట ఇచ్చారట. ఇసుకపల్లి రోడ్డు పక్కన ఇప్పటికే ఎన్నో విద్యాసంస్థలున్నా, కావలికి మహిళా డిగ్రీ కళాశాలలేని కొరత కూడా వుంది. అమెరికాలోటరీక్లబ్ వంటి సంస్థలు దీనికై ప్రయత్నం చేశాయట. కాని వారి కృషి కొనసాగా సాగినట్లులేదు. ఇప్పుడీ విదేశీ భారతీయులను ఎవరు సంప్రదించారో తెలియదు కాని, ఆ ప్రయత్నం మాత్రం జరుగు

జిల్లావార్తలు

తుందని కావలి వికాస సమితి కార్యదర్శి శ్రీమతి కాకుటూరు సుజాత తెలియజేస్తున్నారు.

అల్లూరులో ఈ సత్సంకల్పం, రామకృష్ణ జూనియర్ కాలేజి కరస్పాండెంట్ శ్రీ అల్లంపాటి రామిరెడ్డికి కలిగినట్లుంది. ఇటీవల జరిగిన ఒక సభలో ఆయనీ విషయం బయటపెట్టారు. అల్లూరు స్కూలు, జూనియర్ కాలేజిలలో చదివిన పలువురు విద్యార్థులు ఇప్పుడు అమెరికాలో ఉన్నత స్థానాలలో వున్నారట. వారి సహకారంతో వైవిదాదినుంచే దీన్ని డిగ్రీ కాలేజి చేసే స్తామని అంటున్నాడాయన.

అల్లూరు స్కూలు ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయింది. ఈ షష్టిపూర్తి సందర్భంలో ఆ ముచ్చటకూడా తీరిపోవాలని ప్రిన్సిపల్ శ్రీ నరసింహాచార్యులన్నారు. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డికూడా ఈ సభలో పాల్గొన్నారు. అమెరికా ఆంధ్రుడు శ్రీ సున్నా వెంకటరమణయ్య ట్రస్టు తరఫున నలుగురు విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు బహూకరించారు.

చందలూరుపాడు అగ్నిప్రమాదం

ఎ. ఎస్. పేట మండలం చందలూరుపాడులో 28 వ తేది అగ్నిప్రమాదంలో ఎనిమిది హరిజనుల ఇండ్లు తగలబడినాయట. నష్టం 20 వేలవరకూ వుండవచ్చునంటున్నారు. ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది వెళ్ళి మంటలు ఆర్పేశారట. పెద్దవాళ్ళు పనుల్లోకి వెళ్ళిన సమయంలో పిల్లకాయలు నిప్పుతో చెలగాటం ఆడబోగా ఇండ్లు తగలబడినాయంటున్నారు.

గూడూరు సింహాల నేత్ర శిబిరం

గూడూరు లయన్స్ క్లబ్‌వారు ఇటీవల డి. ఆర్. డబ్ల్యు కాలేజిలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. 1500 మందిని పరీక్షించి, 118 మందికి ఆపరేషన్లు చేశారు; ఉచిత భోజన సౌకర్యాలుకూడా. శిబిరం ముగింపు రోజున చిన్నసభ; జి. ప్ర. ప. చైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి ముఖ్య అతిథి, గూడూరు ఎం.ఎల్.ఎ. శ్రీబల్లి దుర్గా

-కొరవ 7 వ పేజీలో

మార్కెట్ మార్పు మళ్ళీవాయిదా - 60 లక్షలతో రోడ్ల రిపేరు!

బాదావు సంవత్సరాలు [illegible] రిపేరులేక, ఉపేక్షకు పోదుగువాట్లు పోడంలో వరిచి మన్నులో కన్న పాముగా పడివుంటున్న నెల్లూరు మునిసిపాలిటీ నిద్రమేల్కొన్నట్టుంది. ఇన్నిరోజులులేని నిధులు ఇప్పుడెక్కడనుంచి వచ్చిపడ్డాయో తెలియదుగాని ఒక్కసారి కోటి 16 లక్షల పైబడి వ్యయం పనులను చేపట్టబోతున్నారు. 29 వ తేది సాయంత్రం పరామాయిగా గండరగోళం, గదబిడలతో జరిగిన కౌన్సిల్‌సమావేశం ఈ పనులను ఆమోదించింది. ఈ కోటి 16 లక్షలలో 60 లక్షలు పెద్దరోడ్ల రిపేరుకుస్తారట. 56 లక్షలతో మంచినీటి పథకాలు చేపడుతున్నారు. నీటిపథకాలలో 3 మంచినీటి రిజర్వాయర్ల నిర్మాణం ప్రధానమైనది. ఇవి మూడు ఎండాకాలంలోపల పూర్తిచేస్తే, ఈ ఏడాది నెల్లూరు పౌరులు మంచినీటికి కటకటలాడాల్సిన దుర్గతి తప్పుతుందట. పైపెచ్చు అదనంగా 3 వేల కొత్తకొళాయిలు ఇస్తారట. గత రెండుమూడేళ్ళుగా టౌనులో మంచినీటికి ఎంత అవస్థ పడాల్సివచ్చిందో, పోరాటాలు చేయాల్సివచ్చిందో అందరికీ తెలిసిందే. ఆ దారుణపరిస్థితి తిరిగి ఏర్పడకుండా చేస్తానని రమేష్‌రెడ్డి తీవ్రప్రతిజ్ఞ చేస్తున్నారు; మాట నిలుపుకోండి.

ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణ. ఎప్పుడూరాని నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ కె.వి. సుబ్బారెడ్డి హాజరుకావడం. మున్సిపాల్టీ పై అలకో, లేక ఎప్పుడో వుండే ఎన్నికలకు ఇప్పటినుంచే పౌరసమస్యల ఆలాపనో ఎందుకనుకున్నాడో తెలియదుగాని ఆయన ఈ మధ్యకాలంలో మునిసిపాలిటీకి రావడం మానుకున్నారు.

ఈ సమావేశంలో విశేషం. ఏసీ మార్కెట్టు మార్పు [illegible] గాయల మార్కెట్టును తరలించే వారి ప్రతిపాదన కొత్తగా పరిశీలనకు రావడం. ఎందుకనుకున్నారో, ఎవరుచెప్పారో గాని, మార్కెట్ తరలింపుపై ఈ సమావేశంలోనే నిర్ణయం జరిగిపోతుందని విన్నారట. మార్కెట్‌లోని చిన్న పెద్ద వ్యాపారస్తులందరూ కట్టగట్టుకొనివచ్చి, హాలుదగ్గర నిలబడిపోయారు. అయితే కౌన్సిలర్లు అంత అమాయకులా? గంటా గంటన్నరసేపు వాదోపవాదాలాడుకుని ఐదేళ్ళనుంచి చెప్తున్నమాటలే మళ్ళీమళ్ళీచెప్పి ఏకాభి

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రాయం కుదరలేదు కాబట్టి ఈ విషయమై కమిటీ వేయాలని తీర్మానించి, సమస్యను తెలివిగా దాటేశారు.

మాజీ మార్కెట్టు, ప్రస్తుతం పప్పు రంగు చిట్టంగా వుంటికి దట్టించుకున్న స్వతంత్ర సభ్యుడు శ్రీ సందానిబాషా మార్కెట్‌ను డైకస్‌రోడ్డుకు తరలించాలన్నాడు. అధిక సంఖ్యాకులు మద్రాసు బస్టాండుకు మార్చమన్నారు. కొందరేమో టి. బి. ఆస్పత్రి స్థలమైతే శుభ్రంగా వుంటుందన్నారు. మిగిలినవారు వైరాగిమఠం స్థలం కావాలన్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలు, అన్నిపార్టీల కౌన్సిల్ నాయకులతో స్థల నిర్ణయానికి కమిటీ ఎంపికైంది. ఇక అసలు స్థకు అంతేచెల్లు.

—కొరవ 10వ పేజీలో

నెల్లూరు రచ్చబల్ల

విమర్శకుడు

శంకరాచార్యులు

కంచి కామకోటిపీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వాములవారు, చిన్న స్వాముల వారితో కలసి 3 తేది నెల్లూరు వచ్చి, 8 తేది రాత్రి తిరిగి వెళ్ళారు. దేవాలయాల సందర్శన, విశ్వహిందూ పరిషత్ సభ. కార్యక్రమాలు.

పర్యటనలో రాజకీయ వాసన అంటిన తర్వాత, పీఠాధిపతుల ఆకర్షణ తగ్గి పట్టుందండీ!

పంచాయతి ఎన్నికలకు

అన్నిరకాల గుర్తుల రబ్బరు స్టాంపులు - బ్యాడ్జీలు జెండాలు - స్టెన్సిల్స్ రెడీగా వున్నాయి. అభ్యర్థి పేరు వ్రాసి వెంటనే తెలిపిన ఇవ్వగలము.

సంప్రదించండి

ఫోన్ : 4592

ముని ఆర్ట్సు

సంతపేట - గ్రీన్ బిల్డింగ్

నెల్లూరు

జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 5 తేది తిరుపతి మీదుగా నాయుడు పేటకు వస్తారు. 6 తేది మళ్లీ తిరుపతి; 7 నుంచి 10 తేది వరకు నెల్లూరుజిల్లాలో వుంటారు. మధ్యలో పి సి సి నియామకం వార్త వస్తే అంతా రద్దే!

డి టి ఒ నా? డిక్టేటరా?

వృత్తాప్యాది పింఛన్ల పంపిణీకి ప్రైవేటులో నియమింపబడిన ఉద్యోగులకు జీతా లివ్వడంలేదని, వెట్టిచాకిరీ చేయిస్తున్నారని 'జమీన్‌రైతు' వార్త ప్రచురిస్తే; అందుకు శిక్షగా వారందరినీ ఉద్యోగాలనుంచి తొలగించడానికి యత్నిస్తూందట డి. టి. ఒ.

పత్రికల్లో విమర్శవస్తే, తమ ప్రవర్తన సరిదిద్దుకోవాలిగాని; రెచ్చిపోయి పెడసర వైఖరి అవలంబించడానికి ఇది నియంతృత్వ రాజ్యంకాదు, మీరు డిక్టేటరూ కాదండీ, డి. టి. ఒ. గారూ!

ఏకగ్రీవ ఎన్నికలు

జిల్లాలో 255 పంచాయతీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మరణాలు

నెల్లూరు 'బి' వార్డు ఇన్‌కంటాక్సు ఆఫీసరు శ్రీ డి. వెంకటేశ్వర్లు 28 తేది వైద్యపరీక్ష నిమిత్తం భార్యతోటి మద్రాసుకు పోతూ ప్రమాదానికి గురియై దుర్మరణం పాలైనాడు. కారు డ్రైవరుకు కాలువిరిగిందని, ఆయన భార్యకు మాత్రం [illegible] దెబ్బలు లేని తెలుస్తున్నది. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరుకుమార్తెలు వున్నారు. [illegible] క్రియలు నెల్లూరులోనే జరిగాయి.

ఆయన ప్రయాణిస్తుండిన టాక్సీ ఆరోజు ఉదయం 8 గంటల సమయంలో రెక్‌హిల్సు వద్ద నిల్చివున్న లారీని గుద్దిందని, డ్రైవరు వెనుకసీట్లో కూర్చునివుండిన వెంకటేశ్వర్లుకు ప్రమాదమువలన విరిగి [illegible] చనిపోయారని, తిరుగుప్రయాణంలో [illegible] గంట లోగానే కారులో నే ప్రాణాలువిడిచాడని తెలుస్తున్నది. ఆయన మే 31 తేది రిటైర్ కావలసివుంది.

○ ○ ○

కావలి పాతతరం ప్రసిద్ధ న్యాయవాది శ్రీ మేలనాటి నారాయణయ్య (88) 17 తేది తన మూడవ కుమారుడు [illegible] సుబ్రహ్మణ్యంగారియింట ఒంగోలులో కాలధర్మం చెందారు. ఆయన తన సతీ మణి మరణానంతరం ప్రాక్టీసు మాని, ఒంగోలులో వుంటున్నారు.

ఆయనకు నలుగురు కుమారులు, ముగ్గురుకుమార్తెలు వున్నారు. విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరుగా రిటైరైన అనంత పద్మ నాభయ్య, సివిల్ సర్జన్‌గా వుద్యోగ విరమణ చేసిన డాక్టర్ వెంకటేశం, ఒంగోలు మాజీ గవర్నమెంటు ప్లీడరు బాలసుబ్రహ్మణ్యం, ఇంజనీరింగులో మాస్టర్ డిగ్రీ కలిగి అమెరికాలో వున్న వెంకటరమణ ఆయన కుమారులు. గూడూరులో న్యాయ వాదిగా వున్న శ్రీ ఎం. దశరథరాం ఆయన అల్లుళ్ళలో ఒకరు. మన డాక్టర్ కొండూరు రామకృష్ణమూర్తి ఆయన భార్య తమ్ముడు.

ప్రసన్నముఖం, మృదుస్వభావం, ప్రియ భాషణం నారాయణయ్య గారిలోని ఆకర్షణ శక్తులు.

○ ○ ○

మాచర్ల ఎం. ఆర్. ఒ. గా వున్న నెల్లూరియందు శ్రీ పి. శ్రీనివాసులు కుమారుడు, [illegible] (33) [illegible] [illegible] తెలిసింది. [illegible] [illegible] ప్రాణానికి ముప్పుగా [illegible] పరిణమిస్తున్నాయి. [illegible] [illegible] తీసుకోవలసి వుంది.

నెల్లూరు బజారు

మొలగొలుకులు ధాన్యం	(పాతవి)	2800.00
,,	(క్రొత్తవి)	1600.00
మసూరి		1950.00
ఐ. ఆర్. 20		1600.00

Statement about ownership and other particulars about the News Paper

ZAMIN RYOT (Telugu Weekly)

Nellore (Andhra Pradesh)

Form IV (See Rule 8)

1) Place of Publication : 17/170, Thipparajuvari Street, Nellore (A.P.)
2) Periodicity of Publication : Weekly
3) Printer's Name : N. Dolendra Prasad
   Nationality & Address : Indian 17/170, Thipparajuvari St, Nellore, AP
4) Publisher's Name
   Nationality & Address : do
5) Editor's Name : do
   Nationality & Address : do
6) Names and Addresses of the Individuals who own the Newspaper and partners or Share Holders holding more than one percent of the total capital:

Zamin Ryot Committee:

1. Sri N. Sree Ramamurthy -President
   Revenue Colony, Nellore-4
2. Sri T Vanamali -Secretary
   Near Spinning Mill Colony
   A. K. Nagar, Nellore-4
3. Sri N. Dolendra Prasad .Member
   Zamin Ryot Buildings Nellore-1
4. Sri N. Kosala Ram Member
   No.8, Sriram colony,
   Abhiramapuram Madras-18

I, N. Dolendra Prasad hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

N. DOLENDRA PRASAD, Publisher.



పల్లెల్లో పంచాయితీ ఎన్నికల కోలాహలం

నాయుడుపేటా! మునిరత్నం దొరకడం నీ అదృష్టం సుమీ!

పంచాయతీ ఎన్నికలలో ఈనాడి ఎట్టి ఉనా ఉత్సాహం రక్కుడే. సెగలు పొగలు, వేడి వ్రేకాలు, పంతాలు పోటీలు కూడా గరంతో పొలిస్తే రక్కుడే. జిల్లాలో పదమైదు కాలానికిపైగా పంచాయితీల నిర్వోటిగా పల్లెయంటే ప్రజల్లోని నిరుత్సాహం స్పష్టమవుతుంది. తెలుగుదేశం హయాంలో పంచాయతీలు పూర్వ ప్రాభవాన్ని విలువను కోల్పోవడమే దీనికి కారణం కావచ్చు.

సర్పంచ్ల సంగతేకాదు, వార్డుల సభ్యపదవులకూడా పీలోఆకారోజు దినపత్రికల్లో వ్యాఖ్యాసహితంగా పేజీలకు పేజీలు వస్తున్నాయి. అదనంగా ఇవ్వడానికి మాకు మిగిలేదేముంది: వాళ్లపాడిందే మేమూ పాడాలి; పాడిందే పాటరా పాచిపళ్ల దాసరి అనిపించుకోవాలి. ఎందుకొచ్చినగొడవ. అందువల్లనే ముఖ్యమైన కొన్నిటి విషయం మాత్రం చర్చించదలచాము.

నాయుడుపేట మేజరు పంచాయతీలో వుండి కూడా అదుని పనులకు నోచుకోనని దురదృష్టవుటవును. మేజరు పంచాయతీగా వుండి; మునిసిపాలిటీకావడానికి ఎన్నో సంవత్సరాలు పట్టబోవచ్చు.టవును అంతగా విస్తరిస్తున్నది. జనాభా అంతగా పెరిగిపోతున్నది. అటువంటి వూరికి రెండోసారి కలెక్టరు శ్రీ టి. మునిరత్నం సర్పంచ్ కావడానికి అంగీకరించాడంటే దాని జాతకమే మారిపోతుందనుకోవాలి. మునిరత్నంవంటి అనుభవజ్ఞుడు సర్పంచ్ పదవికి వొప్పుకోవడమే గొప్ప. అటువంటి వ్యక్తిని ఏకగ్రీవంగా ఎన్నుకొని, అతన్ని గౌరవించి, అతని సేవలు వుపయోగించుకొని పట్టణాభివృద్ధికి తోడ్పడవలసిన నాయుడుపేటీయులు ఆయనకు పోటీ పెట్టడం దురదృష్టకరం. పోటీ తెలుగుదేశానికి చెందిన వ్యక్తి ఎవరైనా వుంటే తెలుగుదేమో ననుకున్నాము; కాని వాళ్లు సర్దుకున్నట్లుందికాని,శీనయ్య సైనికుడొకరు తలపడుతున్నాడు. పేరు శీనయ్య సేన అయినా అతనికి లోపాయకారీగా తెలుగుదేశం నాయకుల బలం వుంటుందేమో తెలియదు. మునిరత్నం స్వతంత్రుడే; కాంగ్రెస్ తన అభ్యర్థిని పెట్టకుండా, అర్థంగీకార అభ్యర్థి కాబట్టి మునిరత్నం గారినే బలపడుస్తున్నట్లుంది. తెడ్డునాకి ప్రచారం చేయకపోవడంతప్ప శీనయ్య సేన గెలవబోయేదిలేదు, మట్టిలేదు; మునిరత్నంగారే ఢంకా బజాయించి గెలువబోతాడు. అందుమూలానికి గ్రామస్తుల ఐక్యతను ఈ శీనయ్య సేన భంగపరచి భంగపాటు పొందడం అనవసరంగదా!

నాయుడుపేట టవును గందరగోళంగా, రచ్చగా వుంటుంది. వీధులు వైనంగా వుండవు, పారిశుధ్యం అసలేలేదు, మంచినీటి సౌకర్యం చాలదు; అన్నిటికంటే

మంది అధిక నివసిస్తున్న తిరిగి అన్నశ్రీ లేదు. అధికారపక్షంలో పలుకుబడిగలిగిన మునిరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయితే ఈ సమస్యలన్నీ పరిష్కరించబడతాయి, కొత్తదాన్నీ సమకూడతాయి.

ప్రచారంలో కేంద్రమంత్రి నాయుడుపేట అభివృద్ధిని కాంక్షించి వస్తున్న సెలవు. తన టవును భవిష్యదభివృద్ధి తమచేతిలోనే వున్నదని నాయుడుపేట పంచాయతీ ఓటర్లు గమనించగలగాలి. ★

మొదటిపేజీ కొరవ

కూడా అయన్నే వరించవచ్చునని పరిశీలకుల భావన.

ఈ రెండూ జరిస్తే మాత్రం జనార్దనరెడ్డి జాతకం మారిపోయినట్లేలెక్క. ఐదేళ్ల రాజకీయ అజ్ఞాతవాసం నుంచి వెలుగులోకి వచ్చినట్లే భావించాలి. కానీ ఢిల్లీలో వున్న కేంద్రమంత్రులు ఈ ప్రతిపాదనను సమర్థిస్తారా అన్న అనుమానమూ పరిశీలకులలో లేకపోలేదు. ఇప్పుడు కేంద్రంలో వున్న ఏ ఆంధ్ర మంత్రికీ జనార్దనరెడ్డి అనువదుడుకాడు. స్వతంత్ర వ్యక్తిత్వం, స్వేచ్ఛాపోకడ ఆయన లక్షణాలు. అందువల్ల అడ్డుపుల్ల వేయడానికి ఏమాత్రం సందు దొరికినా వారు వదలిపెట్టక పోవచ్చునంటారు. రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఒక బలీయమైన వర్గంకూడా ఆయన్ను ప్రతిఘటించవచ్చునని చెప్తారు. అయితే ప్రధాని స్వయంగా నిర్ణయంతీసుకుంటే ఈ అడ్డంకులన్నీ గాలికి ఎగిరే దూదిపింజల్లా కొట్టుకపోతాయి. ★

జిల్లా వార్తలు

(5వ పేజీ కొరవ)

ప్రసాద్, మాజీ లయన్స్ గవర్నర్ శ్రీ సి. వి. కృష్ణయ్య, వి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. మెహర్ బజి, నెల్లూరు శాంతి జ్యూయలరీ అధిపతి శ్రీ శేక్ అబ్దుల్ మాలిక్ జైలా, డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్యాంపు ఆఫీసర్లుగా డాక్టర్ సి. ఆర్. రెడ్డి, డాక్టర్ వై. కె. ప్రభాకరరెడ్డి వ్యవహరించారు. లయన్స్ ప్రెసిడెంట్ శ్రీ పి. మదన్ మోహనరావు, కార్యదర్శి శ్రీ ఆ. ఎస్. ఆర్. శర్మ, కోశాధికారి శ్రీ కె. వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఆపరేషన్ చేయించుకున్న 118 మందికి అడమాల్ జిల్లాలా పరీక్ష చేసాయరిలాడు.

స్పెషల్ టీచరుపై అత్యాచార యత్నం

గూడూరుమండలం చెన్నూరులో శ్రీమతి కె. రత్నకుమారి (20) అనే స్పెషల్ టీచరుపై అదే గ్రామానికి చెందిన సారిపోయిన సుబ్రహ్మణ్యం, ఆళ్లి పాండు మస్తాను అనే ఇద్దరు యువకులు అత్యాచారం చెయ్యబోయారట. భర్త కె. సిద్ధయ్య ఇంట్లోలేని సమయంలో ఆమె ఒంటరిగా నిద్రపోతుండగా వీళ్ళిద్దరూ ఇంట్లోకొరబడి తమ ప్రతాపం ప్రదర్శించబోయారట. ఆమె అరిచి కేకలువెయ్యటంతో పారిపోయారట. గూడూరు రూరల్ ఎస్. ఐ. శ్రీ టి. ఉరిపాలు దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెల దొంగలు

రాదేడి చోరకవర్షం అన్నట్లు గూడూరు డివిజన్‌లో ఈ మధ్య గొర్రెల దొంగతనం తోడుగావుంది. కాలాయపల్లి, గ్రిడ్డలూరు, కొండాపురం, వెంకటోర, గొల్లపాళెం, జయంపు, చుప్పవల్లి గ్రామాల్లో రాత్రిపూట కొన్ని ముఠాలు ఊరిబయట గొర్రెలు, మేకలను దాటుగా తోలుకొనిపోయి లారీల్లో ఎక్కించి నెల్లూరుకు తరలించేసి, అమ్ముకొంటున్నారు. పోలీసులకు చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు.

నిస్వార్థసేవకు సత్కారం

చెన్నూరులో మిత్రమండలి ఆధ్వర్యంలోని ఉచిత వైద్యశాలలో 16 సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన డాక్టర్ సి. శివయ్య, డాక్టర్ పి. విశ్వమోహనరావులను మిత్రమండలి ఇటీవల సత్కరించింది. డాక్టర్ వై. కె. ప్రభాకరరెడ్డి ఈ సన్మానకార్యక్రమం నిర్వహించారు. మిత్రమండలి అధ్యక్షుడు శ్రీ టి. కృష్ణయ్య వందనాలు చెల్లించారు. ★



•• అశ్రుతర్పణం

అందరికీ మంచివాడు

ఎన్నడూ చెరగని చిరునవ్వు మోమువాడు, మా తమ్ముడు

భవానీశంకర్ ఆంధ్రా బ్యాంకు ఆఫీసర్-చీరాల

24-2-88 తేది బుధవారం అకస్మాత్తుగా

స్వర్గస్థుడైనాడు. భగవంతుని సన్నిధిలో

వారి ఆత్మకు చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ,

వారి స్మృతికి మా అశ్రుతర్పణమర్పిస్తున్నాం.

ఉత్తరక్రియలు : **9-3-88** శిలాప్రతిష్ఠ, **10-3-88** శిలోద్వాసన

తలమంచిలో, మా స్వగృహమున జరుగును.

వేగూరు సురేంద్ర, సుందరరాజారావు, వసంతకుమార్

కృష్ణరాజేంద్రరావు, విజయకుమార్

చెల్లెలు : చంద్రావతి, స్నేహలత, విజయలక్ష్మి, అరుణకుమారి, దేవసేన; తల్లి : బుజ్జమ్మ; భార్య : నిర్మల; పెద్దమ్మ : జైన శేషమ్మ

పిల్లలు : జితేంద్ర - పవీంద్ర; చెల్లెమ్మ - బావలు : శైలజ - అంజనేయులు. వీరజ - బుజ్జయ్యనాయుడు

కావలి సబ్ జడ్జి కోర్టులో

E. P. 39/87 O. S 72/80

ఆంధ్రా బ్యాంకు, కావలి Rep. by మేనేజర్ ...డి హో

[illegible] S/O. పెద్దరామయ్య [illegible]

[illegible] 23.3.88 [illegible] వాయిదా వేయబడినది. [illegible] కోర్టులో [illegible]

-ఎస్. వి. సుబ్బారెడ్డి
అడ్వొకేటు

NOTICE

Be it known to everybody that Banda Ramachandra Reddy of Annareddypalem, Buchi Mandalam executed his last will and testament in a sound and disposing state of mind on 12-12-81 bequeathing his property got under settlement deed dated 26-8-75 in favour of his eldest son Sudhakar Reddy. It appears that dis gruntled elements are trying to create documents from the sisters of Sudhakara Reddy and others. They will not derive any rights there under. Hence not to indulge in creating documents and disturb the tranquility of the relations.

G SESHAMMA
Advocate for
Banda Sudhakar Reddy

శివారెడ్డి పద్యాలు

వేసంగిపాడు పంచాయతీ

[illegible]

ఎవ్వడా మొగోడు?

[illegible]

ఖజాన

[illegible]

జే. వి. రెడ్డి

[illegible]

నరిగంచు వస్త్రాలు

[illegible]

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువాయి)

[illegible]

"పరిశెరెడ్డి భాగవతము" అనేపద్యం [illegible]

మాడరన్ స్కూలు వార్షికోత్సవం

[illegible]

వేణుగాన కచ్చేరి

[illegible]

జేసీస్ పోటీలు

[illegible] 17, 18 [illegible]

ఎస్. ఎస్. ఎస్. శ్రమదానం

[illegible]

★

రైతులోకం

(4 వ పేజీ తరువాయి)

[illegible] 1984 [illegible]

[illegible]

★

[illegible]

మార్చి తిథులు

5 శని విదియ రా 12.08 గం. ప.
6 ఆది తదియ రా 1.07 గం. ప.
7 సోమ చతుర్థి రా 1.57 గం. ప.
8 మంగళ పంచమి రా 2.10 గం. ప.
9 బుధ షష్ఠి రా 1.48 గం. ప.
10 గురు సప్తమి రా 12.40 గం. ప.
11 శుక్ర అష్టమి రా 11.22 గం. ప.

—స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం.ఏ., బి.ఇడి.

★

మునిసిపల్ ఆఫీసు నెల్లూరు

ఆర్. సి. ఎ 1-67/88 తేది 1-3-1988

నెల్లూరు పురపాలక సంఘమువారి ప్రకటన

నెల్లూరు పురపాలక సంఘమువారికి సంబంధించియున్న ఈ క్రింద సుదహరించిన మార్కెట్లు, గంజీఖానాలు వగైరాలు 1988-89 సంవత్సరమునకు అనగా 1-4-88 తేది నుండి 31-3-89 తేది వరకు గుత్తకు యిచ్చు హక్కును 24-3-88 తేది గురువారము ఉదయం 10-30 గంటల నుండి ఈ క్రింద సుదహరించిన గుత్తలు పూర్తి అయ్యేవరకు మున్సిపల్ ఆఫీసువద్ద, శ్రీ మున్సిపల్ కమీషనరు గారిచే గాని, వీరు వారి అనుమతిపొందిన ఇతర అధికారిచే గాని, బహిరంగవేలము జరుపబడునని, యిందుమూలముగా, తెలియజేయడ మైనది. వేలమునకు సంబంధించిన వేలము షరతులు, మరియు ఇతర వివరములు, ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ ఆఫీసరు గారి నుండి తెలుసుకొన వచ్చును.

1) పంతులవారి వీధిలోని, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కూరగాయలు మరియు పూలు, పండ్లు, మార్కెట్టు (సైకిలు స్టాండు లోపలి)
2) [illegible] మార్కెట్టులోని, [illegible] గంజీఖానా
3) పశువుల గంజీఖానా
4) మున్సిపల్ మార్కెట్టు [illegible]
5) కూరగాయల మార్కెట్టు, [illegible]
6) [illegible] మరియు [illegible] మార్కెట్టు
7) [illegible] మాంసము మార్కెట్టు
8) [illegible] మున్సిపల్ చేపల మార్కెట్టు
9) [illegible] కూరగాయల మార్కెట్టు
10) డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మున్సిపల్ కూరగాయల మార్కెట్టు, [illegible]

ఎస్. ఎ. సత్తార్
కమీషనరు

ఈ ఏడాది నంది అవార్డులన్నీ 'శృతిలయలు' కొట్టేసింది!

1987 సంవత్సరం ఉత్తమ చిత్రంగా "శ్రుతిలయలు" ను రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డుల కమిటీ ఎంపిక చేసింది. ఆ చిత్రానికి ఉత్తమ దర్శకుడుగా కె. విశ్వనాథ్, ఉత్తమ కథానాయికగా సుమలత, ఉత్తమ బాలనటుడుగా మాస్టర్ మల్లాది శ్రీనివాస్, ఉత్తమ సంగీతదర్శకుడుగా కె. వి. మహదేవన్, ఉత్తమ శబ్దగ్రాహకుడుగా ఎం. ఆర్. విశ్వనాథన్, ఉత్తమ నృత్యదర్శకుడుగా కె. వి. సత్యనారాయణ, ఉత్తమ పాటల రచయితగా సీతారామశాస్త్రి నంది అవార్డులు అందుకోబోతున్నారు. ఇన్ని అవార్డులు ఒకే చిత్రానికి రావడం ముదావహం.

ఇతర అవార్డులు

ద్వితీయ ఉత్తమచిత్రం "అభినందన". తృతీయ ఉత్తమచిత్రం "ప్రజాస్వామ్యం". ఉత్తమ కథారచయిత జంధ్యాల (పడమటి సంధ్యారాగం). ఉత్తమ నటుడు: చిరంజీవి (స్వయంకృషి). ఉత్తమ సహాయనటుడు: ... (...). ... ఒక్కని నటన ప్రదర్శించిన సత్యనారాయణకు, విశేషాత్మక చిత్ర మైనందుకు 'అహనా పెళ్ళంట'కు ప్రత్యేక జ్యూరీ అవార్డులు.

పై చిత్రాలలో "అభినందన, ... శంకరాభరణం" ఇంకా పరుగు విడుదల కాకపోవడం గమనార్హం.

'కళాసాగర్' అవార్డులు

ఉత్తమ చిత్రం 'ప్రజాస్వామ్యం', ప్రత్యేక ప్రశంస 'కులాల కురుక్షేత్రం', ఉత్తమ దర్శకుడు: జంధ్యాల (పడమటి సంధ్యారాగం), ఉత్తమ నటుడు: చిరంజీవి (పసివాడి ప్రాణం), ప్రత్యేక ప్రశంస: రాజశేఖర్ (ఆహుతి), ఉత్తమనటి: విజయశాంతి (స్వయంకృషి), ప్రత్యేక ప్రశంస: సుమలత (శ్రుతిలయలు), కేరెక్టర్ నటుడు: రావుగోపాలరావు (దొంగదొంగ). కేరెక్టర్ నటి: జయసుధ (ఆత్మబంధువులు), హాస్య నటుడు: సుత్తివేలు (పట్టభద్రుడు) ... [illegible]

కళాసాగర్ 'చెన్నపట్నం చిన్నోళ్లు', జగపతి ఆర్ట్ పిక్చర్స్ 'సింహాసనం', రమాఫిలిమ్స్ 'కొండవీటి మొనగాడు', వైజయంతీ ఆర్ట్స్ 'ఆదియుగం', శ్రీ రాఘ

—తరువాయి 11వ పేజీలో

మద్రాసు సినిమా వార్తలు

సంధ్యారాగం)". ద్వితీయ ఉత్తమ కథా రచయిత జి. ఎస్. కుమార్ (మువ్వ గోపాలుడు). ఉత్తమ నటుడు: చిరంజీవి. (స్వయంకృషి). ఉత్తమ సహాయనటుడు: ... (ఆహుతి). ఉత్తమ సహాయ నటి రాధిక (కార్తీక పౌర్ణమి). ఉత్తమ ఛాయాగ్రాహకుడు: వి. ఎస్. ఆర్. స్వామి (విశ్వనాథనాయకుడు). ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత: సి. ఎస్. రావు (శంకరదేవయాని) ఉత్తమ మాటల రచయిత: ఎం. వి. ఎస్. హరనాథరావు (ఇదా ప్రపంచం). ఉత్తమ నేపథ్య గాయకుడు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం (అభినందన). ఉత్తమ నేపథ్య గాయని: పి. సుశీల (విశ్వనాథ నాయకుడు). ఉత్తమ కళాదర్శకుడు: భాస్కరరాజు (విశ్వనాథనాయకుడు). దర్శకుని తొలి ఉత్తమచిత్రం: గీతాకృష్ణ (సంకీర్తన) ఉత్తమ ఎడిటర్: గౌతంరాజు (చందమామరావే). ఉత్తమ విలన్: నూతన్ ప్రసాద్ (ప్రజాస్వామ్యం). ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్: పి. వెంకటరావు (విశ్వనాథ నాయకుడు).

రావుగోపాలరావు (దొంగదొంగ). కేరెక్టర్ నటి: జయసుధ (ఆత్మబంధువులు), హాస్య నటుడు: సుత్తివేలు ప్రసాద్ (చందమామరావే), ప్రత్యేక ప్రశంస: ఎ. బ్రహ్మానందం (అహనా పెళ్ళంట), హాస్యనటి: శ్రీలక్ష్మి (మన్మథలీల - కామరాజుగోల), కథ: మల్లాది (దాసరి నారాయణరావు), సంభాషణ రచయిత: ఎం. వి. ఎస్. హరనాథరావు (కులాల కురుక్షేత్రం), గేయ రచయిత: జాలాది (ఇదా ప్రపంచం), నేపథ్య గాయకుడు: బాలసుబ్రహ్మణ్యం (మజ్ను), ప్రత్యేక ప్రశంస: శ్రీనివాస్ (ప్రజాస్వామ్యం), నేపథ్య గాయని: పి. సుశీల (శ్రుతిలయలు), సంగీత దర్శకుడు: బాలసుబ్రహ్మణ్యం (పడమటి సంధ్యారాగం), ఛాయాగ్రాహకుడు: దివాకర్, (పడమటి సంధ్యారాగం), సంచలన నిర్మాత: ఎస్. గోపాలరెడ్డి.

కొన్ని కొత్తచిత్రాల పేర్లు

ఎ. ఎన్. ఆర్. నటించే ఎస్. ఎస్. క్రియేషన్స్ చిత్రం 'రావుగారిల్లు', శివదుర్గ



"కలెక్టర్ విజయ"లో రమ్యకృష్ణ, నరేష్

తమాషాగుంది - తాతావతారం!

నెల్లూరుకు చెందిన ఒకప్పటి కొత్త చిత్ర నిర్మాతలు నవనాథరావు, వెంకురెడ్డి సాహిత్య మాధవ పతాకం పేరున "శ్రీ తాతావతారం" చిత్రం నిర్మించారు. నవనాథరావు జీవనవృత్తి వైద్యరంగం. మనోప్రవృత్తి కళారంగం. ఆయన నాటకకళను బాల్యంనుంచి కాపాడుకొంటూ వచ్చారు. నాటక కళాపరిషత్తుల్లో నటుడుగా, దర్శకుడుగా ఉత్తమ బహుమతులు అందుకున్నారు. నాటకరంగం ద్వారా మరోమెట్టు సినిమా రంగంపైనా. ఆ మెట్టుమీద కాలుపెట్టాడు.



"దొరగారింట్లో దొంగోడు"లో రాధ

నిర్మాతగానేగాక ఈ చిత్రంలో ఒక పాత్రనుగూడా పోషించారు.

ఇక వెంకురెడ్డి జీవితమార్గం వ్యవసాయ రంగం. అభిరుచి మాత్రం కళారంగం. వ్యవసాయ రంగంలో మంచి ఫలసాయం సాధించే శక్తిసంపన్నుడైన వెంకురెడ్డి సినిమారంగం సాగుకు సన్నద్ధమయ్యారు.

ఈ చిత్రానికి కథ, మాటలు ఆదివిష్ణు వ్రాశారు. హాస్యరసం ప్రధానంగాగల ఇతివృత్తమిది. ప్రతిపాత్రను హాస్యస్ఫూర్తికే వాడుకున్నారు.

గోపాలకృష్ణ (నరేష్) తల్లి, తండ్రి చిన్ననాడే చనిపోయారు. వారివి మామూలు చావులు కావు, తండ్రి త్రాగుబోతు, బాగా త్రాగి రైల్లోంచి క్రిందపడి చనిపోయారు. తల్లి ఉరివేసుకొని చనిపోతుంది. గోపాలకృష్ణను అతని తాత (కోట శ్రీనివాసరావు) గారాబంగా పెంచుతాడు. ఇరవై రెండు సంవత్సరాల వయసులోకూడా తాత గోరుముద్దలు తినిపిస్తాడు గోపాలకృష్ణకు. తాతావతారం గారాబపు పెంపకంతో గోపాలకృష్ణ బుద్ధావతారంలా తయారవుతాడు. తోటి కాలేజీ కుర్రవాళ్ళ ప్రోత్సాహంతో గోపాలకృష్ణ అమాయకంగా తనతోటి విద్యార్థిని తులసి (సాగరిక) ప్రేమలో పడతాడు. ఆమెకు నెలరపేట్లు చేస్తాడు. తనను పెళ్ళి చేసుకోమని తులసి ఒత్తిడి చేస్తుంది. తాత ఒప్పుకోనిదే పెళ్లి చేసుకోలేనంటాడు గోపాలకృష్ణ. తాతకు చెప్పే ధైర్యం చిక్కబట్టుకోలేకపోతాడు. తాత అమెరికా వెళ్తాడు. గోపాలకృష్ణ ఆ ఊరినుంచి పారిపోతాడు. పరాయి వూళ్ళో సొమ్ము, సూటుకేసు పోగొట్టుకొని ఓండికి తంటాలు పడుతుంటాడు. ఇంతలో చిత్త బాబు (వేలు) లటస్త పడటంతో ఇల్లు చేరుకుంటాడు. ఇంతలో తాత అమెరికా నుంచి తిరిగివస్తాడు. గోపాలకృష్ణకు, తులసికి పెళ్లి చెయ్యాలనుకుంటాడు తాత. పిల్లదరిది అన్నాచెల్లెళ్ళ వరస అని తెలుసుకొని ఆ పెళ్ళి జరిపించటం మానేస్తాడు తాత. కొంత గందరగోళం ద్వారా గోపాలకృష్ణ, తులసి పారిపోయి దేవాలయంలో పెళ్ళి చేసుకుంటారు. పిల్లదరిది అన్నాచెల్లెళ్ళ వరసకాదని ఆలస్యంగా తెలుసుకున్న తాత సంతోషిస్తాడు. ఇదీ కథ.

చిత్ర సమీక్ష: గ్రిద్దలూరు గోపాలరావు

హాస్యచిత్రాల్లో కథకంటె సన్నివేశాలకు ప్రాధాన్యత ఎక్కువ వుంటుంది.

—తరువాయి 11 వ పేజీలో

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

మా అసలు సంగతికివస్తే కుముద్ బెన్ జోషీ ప్రసంగాలు, కార్యక్రమాల వంటి వేటితో కూడా నేను పోటీపడలేకపోయాను. కాని ఆమె మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అగౌరవ ప్రమాణవర్తనని మొన్న ఆమె నెల్లూరుకు వచ్చిన సందర్భంలో ఆమెను కలుసుకున్న వుడు నాకనిపించింది. ఆమెలో ఎటువంటి దేవులంలేదు; అంతస్తుల అహం అసలేదు; మాట్లాడితే ముత్యాలు రాలులా యని, నవ్వితే నవరత్నాలు క్రింద పడులాయనే బిగువులేదు; గర్వంగిర్వం వంటి వస్తువు వెతికినా కనపడదు; అతి నిరాడంబరంగా, నవ్వుతూ గలగల మాట్లాడుతూ ఒక సామాన్యురాలుగా వుట్టింది ఆమె. ఆమెకు ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయి; వున్న అభిప్రాయాలను దాచకోకుండా ముక్కుసూటిగా ముక్కలుకొట్టినట్లు మాట్లాడే బలహీనత వుంది; వ్యామోహం, సేవాభావం, నిరంతర ప్రజాసాన్నిహిత్య

పిలుపు ఆమెలో వురకలు వేస్తున్నాయి. అది గవర్నరు పదవిని స్వీకరించేవారికి అవసరమేమో; గవర్నరుగా వుండేవారు కాస్త సంయమనంతో వ్యవహరిస్తే బాగుంటుందని చెప్పకతప్పదుగాని, బంగారు పంజరంలో చిలకపలె బందీగా, కుక్కిన పేనువలె పడివున్నట్లు పడివుండాలనడం భావ్యమా? కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోవున్న రాష్ట్రాల గవర్నర్లంతా వివాదగ్రస్తులవుతున్నారు; కాని ఏ కాంగ్రెసేతర మంత్రివర్గమూ తెలుగుదేశం ప్రభుత్వంవలె గవర్నర్లను ఆగుడు పట్టించడంలేదు. కుముద్ బెన్ జోషీ తన పరిధిని దాటిందని ఆరోపిస్తూనే, రామారావు తన హద్దులు దాటడం విచిత్రం.

గవర్నరు, రాజభవన ఖర్చుల విషయం ఇప్పటికి బహుశా రాజ్యాంగం అమలుకు వచ్చిననాటినుండి ఏరాష్ట్రంలోనూ శాసనసభ చర్చకు రాలేదు; గవర్నరుకు వ్యతిరేకంగా మంత్రివర్గం తీర్మానించడమంటూ కూడా జరగలేదనుకొంది. అటువంటిది నేరుగా రాజ్యసభకే తీసుకుపోవడమంటే రామారావుగారు తన ప్రభుత్వ ప్రత్యేకతలుగా చెప్పుకునే వాటిలో దీన్నికూడా ఒక ప్రత్యేకత క్రిందనే చెప్పవచ్చు. ఆ పేర్చి చర్చకు ప్రతిపాదించారు; సభ్యులు దానిని అనుమతించారు. సభాధ్యక్షుని దూషించడానికి అధిక్షేపించే అధికారం ఎవ్వరికీలేదు. కాని అంత విశాల హృదయుడు, శాంతమూర్తి, అనుభవజ్ఞుడు అయిన శంకర్ దయాళ్ శర్మ సభలో అవాంఛనీయమైన ఆ వివాదానికి ఆస్కారం లేకుండా, తాను అవమానితుడనయ్యాననే అభిప్రాయానికి అస్కారం లేకుండా, ఇరువురిని తన ఛేంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసివుంటే ఎంత బాగుండేది అనిపించింది. కాని అంత పెద్దవారికి, అంత వున్నతమైన స్థానంలో వున్నవారికి చెప్పగలవారము మనవంటి సామాన్యులం?

గవర్నరు కుముద్ బెన్ జోషీ ప్రజల మనిషి; సందేహంలేదు. కాని గవర్నరు పదవిలో వున్నది కాబట్టి తనను నియమించినవారికి, తనను అభిమానించేవారికి సంకటం లేకుండా మసలుకో గలిగితే ఎంతో బాగుంటుంది.

అక్షరాలా నిజమైంది!

భారతరత్న ఇందిరమ్మ రూపవాణి కార్యక్రమాన్ని కాంగ్రెస్‌లోని ఒకవర్గం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనానికి వుపయోగించుకొంటున్నదని గతవారంవ్రాశాను. అట్లా ఎందుకు వ్రాశానా అని తర్వాత అనుకున్నాను. కాని 26తేది ప్రారంభోత్సవ కార్యక్రమ సరళి చూచినప్పుడు 'నో రిగ్రెట్స్' అనిపించింది.

మొదటిరోజే ననుకోండి - అవి వొక ఏర్పాట్లా? గవర్నరు ప్రారంభోత్సవానికి తగినట్లుగా వుందినాయా? పబ్లిసిటీ ఏది? కార్యక్రమంపట్ల అనురక్తితో, ఇందిరమ్మ పట్ల ప్రేమాభిమానాలతో స్వచ్ఛందంగా పబ్లిసిటీ ఇవ్వాలని అభిలాష పడినవారికి కూడా లేదీ వగైరా వివరాలు చెప్పిన వాడేడీ? లక్ష కరపత్రాలు, వెయ్యి పోస్టర్లు ఏమైనాయి- ఆనాటికి కనపడలేదే? తగిన ప్రచారమే వుండివుంటే అలతమంచి కార్యక్రమానికి అంత స్వల్పసంఖ్యలోనా జనం రావలసింది? రాజకీయ వాదులతోకూడిన ఆర్గనైజింగ్ కమిటీ సంగతి పోనీండి, తత్సంబంధిత అధికార్లు ఏమిచేస్తుండినారు? ఎవరో బహూకరించిన టోర్లులు, ఇందిరమ్మ కటౌట్ మినహాయిస్తే కమిటీ చేసిన ప్రత్యేకమైన ఏర్పాట్లు ఏమున్నయ్- ఒక్కో పవరకొయ్యా అడ్డంకట్టడమా? వెనకవాళ్లకు కనపడకుండా ముందున్నవాళ్ళ నిల బడడమా? గులకరాళ్ళు, పల్లేరు గాయలు గుచ్చుకొనేట్లు సుఖాసనాలు కల్పించడమా? గవర్నర్ వంటి వి.ఐ.పి. లకూ నేలమీదవేసిన నాలుగు పరుపులపైన శుభ్రమైన గుడ్డసైతం పరవలేకపోవడమా? గవర్నరు వగైరా పెద్దలకు స్వాగతించడానికి వేదికఎక్కి-తక్కుక్కుమనడానికి అనంరూపంలకు అంబంవం కావలసింది కాంగ్రెస్ సంస్కృతిగాని, ఇందిరమ్మ సంప్రదాయంగాని లేని ఆ లాయరు గారా? ఎంత విద్యుత్ కొరతైనా కోతైనా ఆ గ్రౌండ్ అంతచీకటి కొట్టుకోవడమేమిటి? ప్రక్కనేవున్న ఎగ్జిబిషన్‌కు లేని కొరత ఇందిరమ్మ రూపవాణికొచ్చిందా? ఈ విధంగా వ్రాసుకొంటూపోతే అన్నీ లోట్లే. నిర్వాహకులు తమ వ్యక్తిగత అభిప్రాయాల ప్రదర్శనానికిచ్చిన ప్రాధాన్యత తమ కార్యక్రమం కళకళలాడే ఏర్పాట్లకు ఇవ్వలేకపోయారు. అధిక్యతైనా దక్కిందా అంటే అది వేదికమీద కనబడ-వరకే పరిమితమైందికాని, గవర్నరు వద్ద ప్రాధాన్యతను అందరూ చూస్తుండగా ఇంకొకరు కొట్టేశారు.

ఇన్నిలక్షలు ఖర్చవుతుంటే అన్నిలక్షలు వసూలు చేయాలి అని అంచనాలు వినిపించాయిగాని, ఏర్పాట్లుచూస్తే ఆ లక్షలన్నీ ఏమైనాయా అనిపిస్తుంది. దుర్వినియోగం చేశారని ఆరోపించడం అభియోగించడం నా వుద్దేశ్యంకానేకాదు. అక్కడ చూచినప్పుడు అంత వ్యయం కనపడనం లేదన్నదే సంశయం.

కృష్ణాపురంలో జవహర్ బాలల కళాకేంద్రం ఆధ్వర్యాన ఈ వుత్సవం జరిగింది. స్కూలు దాతలు, నిర్వాహకులు, శాసనసభ్యులు గారైన రాజమోహనరెడ్డిగారు; ఆహ్వానాలు పంపించిమాత్రం కలెక్టరుగారట. దాని ఆహ్వానాన్ని అందుకోవడానికి ప్రత్యేక అర్హతలేమిటో తెలియదుగాని, నెల్లూరులో దాతగినవారికికూడా ఆహ్వానం రాలేదు. శ్రీ గోపాలరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి వంటివారు ప్రత్యేకాహ్వానితులేమో?

అంతమంచి స్కూలును సిటికుకూడా నోచుకోని ఒక ఎడారితో సమానమైన ప్రదేశంలో పెట్టారు; భవిష్యత్తు సంగతి తెలియదుగాని, ఇప్పుడు అనుకోవడం మాత్రం అక్కడ ఆస్కూలు విజయవంతం కావడం కష్టమేమోనని! ఇటువంటి ఆదర్శవంతమైన స్కూలును ఎక్కడో మారుమూల ప్రదేశంలో కాకుండే జిల్లాకు కేంద్రంగావుండే నెల్లూరు దగ్గరగా అనువైన ఆదర్శమైన పరిసరాలు గలిగిన ప్రదేశంలో ఎందుకు పెట్టకూడదు?

భారతరత్న

(2 వ పేజీ తరువాయి)

పాల్గొంటున్నారు. అంతా స్థానికులే. వృత్తికళాకారులకంటే విద్యార్థినులు, ఉద్యోగుల సంఖ్యే ఎక్కువగావుంది. వీరికి రోజుకి 30 రూపాయల లెక్కన ఇస్తామని చెప్పారట నిర్వాహకులు. కానీ ఈనాటి వరకు ఒక్క రూపాయి యివ్వలేదు. సాయంత్రం 4 గంటలకే వచ్చి, మేకపాదులు చేసుకుని రాత్రి 9 గంటలకు తిరిగి పోవాలి. అంతసేపు వారిచేత వెట్టిచాకిరీ చేయించుకొంటూ టీనీళ్ళు కూడా ఇవ్వడంలేదట. కళాకారులపట్ల నిర్వాహకులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం భరిగర్హణీయంగా వుంది.

కళాకారుల విషయమేకాదు, అసలు ప్రదర్శన ఏర్పాట్లుకూడా అధ్వాన్నంగా వున్నాయి. రూపకాన్ని ఎంత అద్భుతంగా రూపొందించారో, ప్రేక్షకులకు దాన్ని అంత అవకతవకగా ప్రదర్శిస్తున్నారు. వై.ఎం.సి.ఎ గ్రౌండులో ఒకమూల చవకకర్రలతో క్యారికెడ్లు కట్టడం తప్ప మరే వసతులూ కల్పించలేదు. ముందు వరుసలో ప్రేక్షకులు నిలబడిపోవడంతో వెనుకవుండే వారికి ఏమీ కనపడడంలేదు. పైపెచ్చు గ్రౌండును కనీసం చిమ్మి శుభ్రంకూడా చేయలేదు. గాలికొడితే దుమ్ము కళ్ళలో నిండిపోతుంది. పల్లేరుగాయలు కాళ్ళను పుండ్లు చేస్తున్నాయి. సాయంత్రం నాలుగు బిందెల నీళ్ళు చల్లించడానికికూడా గతి లేకుండా పోతుంది నిర్వాహకులకి.

అన్నిటికంటే అన్యాయమైన విషయం- కాంగ్రెస్ అతిరథ మహారథులు టౌనంతా తిరిగి 3, 4 లక్షలకుపైగా దండిన ఈకార్యక్రమానికి, పల్లెల్లో టౌనులో ప్రచారం చేసే దిక్కులేదు. కరపత్రాలు వేయించి పంచడానికికూడా మనసొప్పి మాటవిప్పక పోవడంతో, అంత పెద్ద గ్రౌండు జనంలేక వెలవెలపోతుంది. మొన్న మంగళవారమైతే అంతమందలమందికూడాలేదు. ఇందిరమ్మపై భక్తితోకాకపోయినా, కాంగ్రెసకు ప్రచార కార్యక్రమంగానైనా దీనికి పల్లె పల్లెనా ప్రచారం కల్పించవచ్చు. ఆఖరకు టౌనులో సైతం మున్సిపాలిటీ భాగం మందికి దీనిసమాచారం తెలియకుండాలేదంటే ఏమను కోవాలి? దీనికోసం దండిన లక్షల దబ్బు దేనిమీద ఖర్చు చేశారనుకోవాలి? కాంగ్రెస్ పెద్దలకి మరి ఇంతకక్కుర్తి తగదు

—మా ప్ర. వి.

నెల్లూరు మున్సిపాల్టీ

(5 వ పేజీ తరువాయి)

ఈ సమావేశంలో రోత పుట్టించిన సంఘటన. నిధుల పంపకం పక్షపాతధోరణిలో జరిగిందంటూ కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ వేజెండ్ల సుధాకరరెడ్డి సృష్టించిన గందరగోళం. అనుద్ధ తుఫాను నిధులగాను వచ్చిన 10 లక్షల రూపాయలను పంచడంలో చేర్మన్ వివక్ష చూపుతున్నారని, కొన్ని వార్డులను కన్నతల్లి ప్రేమతో కొన్నింటిని సవతితల్లి ప్రేమతో చూస్తున్నారని సుధాకరరెడ్డి ఆరోపించారు. సహజోద్రేకి కావడంతో పెద్దగా అరుస్తూ, గట్టిగా కేకలుపెడుతూ, దబదబ బల్లలు బాదుతూ సంచలనం సృష్టించారు. పాపం చేర్మన్ చాలాసేపు సామరస్యంగా సర్దిపెట్టడానికి ప్రయత్నించారు కాని, సుధాకరరెడ్డి ఆవేశం శృతిమించి రాగాన పడడంతో తానూ దబాయింపుకు దిగారు. అనవశ్యంగా ప్రవర్తిస్తే బయటకు పంపేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

సుధాకరరెడ్డి అడిగిన ప్రతిపనినీ తాను చేశానని, అందరికీ 30, 40 వేలకు మించి ఇవ్వని తుఫాను నిధులలో ఆయనకు లక్ష రూపాయలిచ్చానని; సాధారణ నిధులలో ప్రధాన రహదారుల పనిమాత్రమే చేపట్టాలని తీర్మానించుకున్నా ఆయన వార్డులో అత్యవసరమని అడిగినందువల్ల ఇంటర్నల్ రోడ్లకు లక్ష రూపాయలిచ్చానని; తన వార్డుకు అన్యాయం జరిగితే అడగాలేతప్ప ఇతర వార్డులకు చేస్తున్న పనిని ఆక్షేపించే అధికారం కౌన్సిలర్‌కు లేదని చేర్మన్ వాదించారు. అప్పటికీ సుధాకరరెడ్డి శాంతించలేదు; గలాటా మానలేదు. చివరకు కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ పులిమి రత్నాకరరెడ్డి, ఎమ్మెల్యే కె. వి. సుబ్బారెడ్డి కలిసి ఆయన్ను బుజ్జగించి కూర్చోబెట్టారు.

అసలు మునిసిపల్ నిధులను వార్డులవారీగా, కౌన్సిలర్లవారీగా పంపకం పెట్టడం దుష్ట సాంప్రదాయం. గతంలో కాంగ్రెస్ ముఠాల కుమ్ములాటలో తన పదవికి ముప్పురాకుండా చూసుకోవడానికి అప్పటి చేర్మన్ శ్రీ మాలకొండయ్య ప్రవేశ పెట్టిన పాడుపద్ధతి ఇది. టౌనులో ఒక్కొక్క విభాగంలో చేయాల్సిన పనులన్నింటిని జాబితా చేసుకుని, వాటిలో ప్రాధాన్యతాక్రమం నిర్ణయించి; అవసరం, ప్రజాసౌకర్యం దృష్టితో నిధులు కేటాయించాలి కాని, కౌన్సిలర్లకు వాళ్ళ తాత సొత్తును పంచినట్లు సమాన వాటాలు నిర్ణయించడ మేమిటి? రమేష్‌రెడ్డి ఈ దుష్ట సాంప్రదాయాన్ని నివారించడం మేలు. ★

సినిమా

(9 వ పేజీ తరువాయి)

చంద్ర ఆర్ట్ పిక్చర్స్ 'అగ్నిజ్వాల' శ్రీ వర్మాజన ఫిలిమ్స్ 'అపరిచిత చక్రవర్తి', శాంతారామ్ ప్రొడక్షన్స్ 'వసంతపూర దిష్టిలం', ఉఖా ఆర్ట్ ప్రొడక్షన్స్ 'వగా కోడె దొంగలు', సుధీసార్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 'దొంగసాక్షి', పూజిత మూవీస్ 'శిరాయి పాండవులు', శ్రీలక్ష్మీ దేవి పిక్చర్స్ 'రాకీవుత్రయ్య', సురేష్ ప్రొడక్షన్స్ 'బ్రహ్మపుత్రుడు', ప్రసాద్ సినీ ఎంటర్ ప్రైజెస్ 'ఇన్స్పెక్టర్ కిల్లాడి', పూర్ణిమా ఆర్ట్ క్రియేషన్స్ 'మా ఇంటి రామాయణం', శ్రీనాధ ఆర్ట్ ప్రొడక్షన్స్ 'మా తెలుగు తల్లి', శ్రీనివాస ప్రొడక్షన్స్ 'మహారాజశ్రీ మాయగాడు', ఈ తరం ఫిలిమ్స్ 'నవభారతం', శ్రీ జయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ 'ఓ రామమ్మ కథ', జి. జి. ఆర్ట్ క్రియేషన్స్ 'ఓ తల్లి కథ', ఎవర్ గ్రీన్ పిక్చర్స్ 'ప్రణయ సాగరం', రాజ్ సినీ ప్రొడక్షన్స్ 'ప్రియమిత్రులు' సురేష్ ప్రొడక్షన్స్ 'రైతు రాజ్యం', తారకరామ ఆర్ట్ పిక్చర్స్ 'రిక్షా రాముడు', శ్రీ జయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ 'సంసారబంధం', దమయంతిఆర్ట్ పిక్చర్స్ 'స్వీట్ హోమ్', శ్రీ దుర్గా ఫిలిమ్ క్రియేషన్స్ 'ముగ్గురు బాబాయిలు', శ్రీ రేఖా ఆర్ట్ మూవీస్ 'శ్రీ కనకమాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'.

"కిన్నెర" అవార్డులు

హైదరాబాద్‌లోని 'కిన్నెర' అవార్డులు ఈ విధంగా ఉన్నాయి. ఆత్మబంధువులు (ఎ. ఎన్. ఆర్) స్వయంకృషి (విజయశాంతి), ఇదా ప్రపంచం (వై. అనిల్ బాబు). పుష్పక విమానం (సింగీతం శ్రీనివాసరావు) ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం (సంకీర్తన)శ్రీనివాస కల్యాణం (పి.సుశీల), కల్యాణ తాంబూలం (శరత్), అహనా పెళ్ళంట (సూర్యప్రసాద్), శ్రీనివాస కల్యాణం (గౌతమి), 'అభినందన'తో పాటలు రచించిన ఆత్రేయకు, ఆ చిత్ర సంగీత దర్శకుడు ఇళయరాజాకు ప్రత్యేక అవార్డులు ఇవ్వబడ్డాయి.

పై విషయాలను బట్టి ఈ అవార్డుల ఎంపిక తీరు ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. ఈ అవార్డులవల్ల ఉత్తమ చిత్రాలు తయారవుతాయా అంటే అదీలేదు.

సినీనటి ప్రథమ వివాహం

నటి కోటి సూర్యప్రభకు తెనాలి వాస్తవ్యులైన శ్రీ సుబ్బారావు పుత్రుడు, రమేష్‌తో ఫిబ్రవరి 26 ఉదయం తిరుమలలో వివాహం జరిగింది. వధువు బంజసీరు.

నటి లక్ష్మికి ముచ్చటగా మూడో పెళ్లి

నెల్లూరీయుడు, ప్రముఖ దర్శకనిర్మాత నటుడు, వై. వి. రావు పుత్రిక లక్ష్మి. తెరపైన ఆదర్శ గృహిణిపాత్రలు ధరించే ఈమె ఇటీవల ముచ్చటగా మూడో పెళ్ళి చేసుకుంది. ఈమెకు ప్లస్ టూ చదువు తున్న ఓ కూతురుంది. ఈమె మొదటి భర్త లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో ఉన్నతోద్యోగి. అతనికి విడాకులిచ్చి, మోహన్ అనే మలయాళ నటుడ్ని పెళ్ళి చేసింది. ఇతన్నించికూడా విడిపోయి, ఇటీవలే శివచంద్రన్ అనే 37 ఏళ్ళ నటుడ్ని పెళ్లాడింది. శివచంద్రన్ అసలు పేరు ... పాత్రికేయులతో లక్ష్మి ఇలా అంది: "నాకిది వరకు రెండు వివాహాలు జరిగినా . ఏ భర్తా తన దబ్బుతో నాకు ఒక్కటైనా కొనివ్వలేదు. అంతా నేనే. శివచంద్రన్ మనస్తత్వం, నా మనస్తత్వం దాదాపు ఒకటే. ఆయన నన్ను

సుఖంగా అర్థం చేసుకున్నారు. నా ఆస్తి పాస్తులపైన ఆయనకు పిసరంతైనా ఆశ లేదు. ఆయన తొలుదొల్త దర్శకత్వం వహించే ఓ తమిళ చిత్రంలో నేనునాయిక. ఓట్ డోర్ షూటింగ్‌కు కుర్తాలం జల పాతం వద్దకు వెళ్ళినప్పుడు ఆయనా,నేనూ ఎన్నో విషయాల గురించి చర్చించుకుంటూవుండగా హఠాత్తుగా ఆయన 'మనం పెళ్ళి చేసుకుందామా'? అన్నాడు. నేను ఉక్కిరిబిక్కిరి అయిపోయాను. నాకు జాతకాలమీద అట్టే నమ్మకం లేకపోయినా- నాకు మూడో పెళ్ళియోగం ఉందని నా జాతకంలో ఉంటట. మా అమ్మతో సంప్రదించాక పెళ్లికి అంగీకరించాను. మొదట హిందూ సంప్రదాయం ప్రకారం ఆయన నా మెడలో తాళి కట్టారు. ఆ తర్వాత వారి పద్ధతి ప్రకారం చర్చిలో వెళ్ళి ఉంగరాలు మార్చుకున్నాం. మా ఇద్దరి పేర్లతో 'శివలక్ష్మి' అనే ట్రస్ట్ నెలకొల్పి, దానిద్వారా బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడానికి నిశ్చయించుకున్నాం," అంది. ♦

ఇది కథకాదు

(4 వ పేజీ తరువాయి)

వారం పదిరోజుల్లో ప్రభుత్వం ఇచ్చే డబ్బు చేతికిరావచ్చు. అప్పులకి ఒక ఎకరా పొలం పోయినా మరొక ఎకరా, ఉన్న కొంపా దక్కుతుంది. పొలాన్ని ఎవరికో అమ్మేసి వచ్చినడబ్బుతో ఏదైనా చిన్న వ్యాపారం చేసుకొని పొట్టపోసుకుంచే సరిపెమ్మని తననుతాను సమాధాన పరచుకుంది.

పిల్లలు పడుకున్న మంచం ప్రక్కనే చాపవేసికుని పడుకుంది. గత వారం దినాలుగా దుఃఖంతో ఆమెకు సరైన నిద్రే లేదు. అలసిపోయి కన్నుమూసిన జానకమ్మ బయట ఏదో శబ్దమైతే నిద్రలేచింది. ఎదురుగా షావుకారు నరసింహారావు.

"జానకమ్మా నీ మొగుడు చేసిన అప్పులో సగానికిసగమైనా తీర్చాలి నీచేతికి డబ్బులాగానే. వాడు నీకీసంగతి చెప్పినట్టు కూడా లేదుగదూ" అంటున్న షావుకారుని నిర్ఘాంతపోయిచూస్తూ "ఎంత?" అని ప్రశ్నించింది. పదివేలు అప్పు. ఐదువేలిస్తే నోటు తిరిగిచ్చేస్తాను" అన్నాడు షావుకారు.

"నేనివ్వను" అని దృఢంగా అంది జానకమ్మ తెగించి.

"సరేలే. ఈ పిల్లలిద్దర్నీ అప్పు తీరే దాకా నాయింట్లో ఉంచుకుంటా" అంటూ ఉండగానే ఇద్దరు మంది ఇంట్లో జొరబడ్డారు.

అప్పుడర్థమయింది జానకమ్మకి తన పరిస్థితి.

"తన బ్రతుకు ఒక భయంకరమైన సాలెగూడులో చిక్కుకున్న పురుగులాటిది. ఈ షావుకారు ఒక సాలెపురుగు. వీడిని చంపేందుకు మందులేదు. నిజం, ఈ పురుగుకి మందులేదు", అన్న విషయం అర్థమయింది.

"అలాగే బాబూ", అన్నది ఇక చేసేదిలేక. షావుకారూ అతని మనుషులూ వెళ్లిపోయాక, ఉరిలాడు బిగించుకుంది; భర్తను చేరుకునేందుకు.

తెల్లవారింది. జనం పోగయ్యారు. "పాపం భర్తపేరిట మనుకారం తెచ్చుకోలేక పోయింది." అనుకుంది ఊరు.

పత్రికలకు కుటుంబాల సంక్షేమాల సంఖ్య పెన్నెంటు నుంచి పదమూడయింది. ★

చిత్ర సమీక్ష

(9 వ పేజీ తరువాయి)

తన మనసులోని భావనుగాఢ ప్రేమను ఆవిష్కరించు వారి మనస్పర్థల చూపించటమూ బాగుండటం. ఇదిని బట్టిన తను గమనించ ఇతని ఆఫీసులో పనిచేసే సహోద్యోగులంతా వారి సమస్యను ఆఫీసుకు తీసుకురావటం, ఆ మనస్పర్థను దూరి బాలాపరారం వారినంతా బుజ్జగించి చక్కబెట్టాలని అంటుంది సందడంగా వుంది. ఉద్యోగం సంపాదిస్తేగాని తన కూతుర్నిచ్చి పెళ్ళిచెయ్యనని పట్టు సదానంద్ (నవనాథరావు) అతని భార్య చిట్టి బాబుకు చెప్పిన సన్నివేశాలు సందడిగా వున్నాయి. కొన్ని కొన్ని సన్నివేశాలు పేలవంగా వున్నాయి.

అన్ని పాత్రలకంటె చిట్టిబాబు పాత్ర హాస్యానికి చక్కగా పుపకరించింది. ఆ తర్వాత బాలాపరారం, గోపీనాథ్ పాత్రలు కొంత చేయూత నిచ్చాయి. చిట్టిబాబు నిరుద్యోగి, దురదృష్టవంతుడు. ఇతను రిక్షా ఎక్కితే ఆ రిక్షా చక్రం పంచరపోతుంది. ఆటో ఎక్కితే అది చెడిపోతుంది. ఉద్యోగం ఇస్తానన్నవాడికి ఏదో ఒకటి మూడుతుంది. ఈ విచిత్రమైన పాత్రలో వేలు నేర్పుగా హాస్యం సృష్టించాడు. నెల్లూరు రంగస్థల నటుడు నవనాథరావు, శ్రీనివాసరావు, రమణారెడ్డి చక్కగా నటించాడు.

నరేష్, వేలు, కోట శ్రీనివాసరావు రావికొండలరావు, రంగనాథ్, నాగరిక మొదలగు మంది నటులతో కూడిన యీ చిత్రం గట్టి దర్శకునిచేతిలో అయితే బాగా రాణించేది. ★

గ్రంథసమీక్ష

(4 వ పేజీ తరువాయి)

ప్రతి సంవత్సరం వైశాఖమాసాన బ్రహ్మోత్సవాలు, అశ్వియుజ శుద్ధమందు నవరాత్రి మహోత్సవం వైభవంగా జరుగుతాయి.

శ్రీ లక్ష్మీనరసింహంగారు రచించిన శ్రీ కామాక్షి స్తోత్రం (దండకములు) శ్రీ మల్లికార్జున స్తోత్రం (అర్ధశత కంద ములు), శ్రీ కామాక్షి-మల్లికార్జున సుప్రభాతం ఈ గ్రంథంలో చేర్చబడినాయి. ఏరి పద్యాలు సరళములై, భావబంధురమై తనరారుచున్నవి. మచ్చుకు.

"జలమో, పత్రమో, పుష్పమో
కలిగినయది భక్తినిచ్చి,
కరములు మోడ్చిన
ఫలమధికంబుగ నిచ్చెడి
సలపోగ సర్వమంగళా కామాక్షి!"

నెల్లూరు 1వ అ॥డి॥ము॥ కోర్టులో

I. A. 52/87 S. C. 35/87


వేణ్నపాలెం దశరథరామిరెడ్డి -వాది

దామ్మారు సుబ్బమ్మ -ప్రతివాది

— నోటీసు —

పై నంబరు పిటీషను లో దబ్బాంకట్టు అయిన మీ నోటీసు నిమిత్తం 31-3-88 తేదికి వాయిదా వేయబడి వున్నది. సదరు ఆరోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టుకు హాజరు కావలయును. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడును.

-జి. నిర్మల
వాది అడ్వొకేటు



దరిశి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 257/87

సిండికేట్ బ్యాంకు, కురిచేడు -వాది

చెట్టి దుర్గా వెంకటసత్యనారాయణశాస్త్రి వగైరాలు -ప్రతివాదులు

చెట్టి దుర్గా వెంకటసత్యనారాయణశాస్త్రి, S/O. గోపాలరావు

సి.14, ఎ.ఎస్.సి. కాలని, కురిచేడు ప్రకాశం జిల్లా.

ఈ నంబరున దావాలో రు. 10,804-65 వసూలు నిమిత్తం వాది మీపైన దావా దాఖలు చేసినందున,మీకు దావా నోటీసు నిమిత్తం 17-3-88 తేదికి వాయిదా వేయబడినది. కాబట్టి మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదారోజు పై కోర్టులో ఉ॥ 10-30 గం॥కు హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా 17-3-88

-ఎస్.వి.ఎస్.శిరారామశాస్త్రి
వాది అడ్వొకేటు

కావలి సబ్‌జడ్జి కోర్టులో

O S. 72/87

కోపి రామయ్య చౌదరి -వాది

కోపి వెంకురామానాయుడు వగైరా -ప్రతివాదులు

1) కోపి వెంకురామానాయుడు S/O. వెంకయ్యనాయుడు నాకిన కోపివారిపల్లి, H O గరిమెన పెంట, కలిగిరి మండలం. -అనువారికి

ఈ నంబరున వాది మీపైన దావా పెట్టి యున్నందుకు మీకు నోటీసు నిమిత్తం 11-3-88 తేదికి వాయిదా వేయబడినది. ఇందువిషయమై మీకుగల ఆక్షేపణలు ఆ దినం పగలు 10 గం॥కు పై కోర్టువారి ఎదుట హాజరయి తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించబడునని ఇందువల్ల రూఢిగా తెలియజేయడమైనది.

-వి. రామకృష్ణరాజు
వాది అడ్వొకేటు

Notice under order 5 rule 1 of cpc

దరిశి డి॥ము॥వారి కోర్టులో

O.S. 265/87

Syndicate Bank Darsi Rep. by its Manager. -వాది

Kale Yogaiah and other -ప్రతివాదులు

To, D2. Medagam Koti-reddy S/o. Buddareddy

నా॥ తూర్పుచౌటపాలెం దర్శి మండలం అనువారికి

ఈ నంబరున వాది దావాలో రావట్టి తొనుటకుగాను మీ పైన దావా దాఖలుచేసి యున్నారు. కాబట్టి మీకేమైన ఆక్షేపణలు వున్నచో పై కోర్టువారి ఎదుట హాజరై 17-3-88 తేది ఉ॥ 10-30 గంటలకు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

-మత్తలూరి శ్రీరామమూర్తి
వాది తరుపు అడ్వొకేటు, దరిశి

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో

O. P. 45/88


In the matter of the estate of late Tirumuru Sridhara Reddy

1) తిరుమూరు స్వర్ణలత
2) తిరుమూరు రాధిక
3) తిరుమూరు శిరీష -పిటీషనర్లు

నోటీసు

పై నంబరు పిటీషనులో పిటీషనర్లు లేట్ తిరుమూరు శ్రీధర్‌రెడ్డిగారి ఎస్టేటు లాయరు యూనియన్ బ్యాంక్, కాకుపల్లి బ్రాంచిలో లాకర్లులో వున్న బంగారు నగలకు Succession certificate ఇప్పించవలసినదిగా దాఖలు చేసుకొన్న పిటీషన్ 11-3-88 తేది వాయిదావున్నది ఎవరికైనా ఆక్షేపణలున్న ఆరోజు ఉ॥ 10 గం॥ కోర్టుకు హాజరై తెలుపుకొన వచ్చును.

-కె.వి. రమణయ్య. పిటీషనర్ల అడ్వొకేటు



Edited, Printed & Published by N. DolendraPrasad at the Zamin Ryot Press, Nellore-524001